బొగతకు పర్యాటకులు ఫిదా



- సెలవు రోజు భారీ గా తరలివచ్చిన జనం
- రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా సందడి

వివరాలు : 16లో..

వరద ప్రవాహంతో దుముకుతున్న బొగత జలపాతం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 మహబూబాబాద్
సోమవారం 21, ఆగస్టు 2017





"వట్టిమాటలు కట్టిపెట్టోయ్... మట్టి గణపతినే పెట్టవోయ్



కేసముద్రంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న వాసవిక్లబ్ ప్రతినిధులు(ఫైల్)

మట్టి గణపతికే జై

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందడి మొదలైంది. ఇప్పటికే ఊరూరా.. వాడ వాడనా.. ఉత్సవాల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రతీయేడులాగే.. ఈసారి రంగు,రంగులతో మిరుమిట్లు గొలిపే గణేషుడి విగ్రహాలు ఓవైపు.. మట్టి పరిమళంతో సహజత్వాన్ని ప్రతిబింబించే ప్రతిమలు మరోవైపు తయారవుతున్నాయి. అత్యధికులు ప్రతీయేడులాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకే ప్రాధాన్యమిస్తున్నారు. పీవోపీతో రూపుదిద్దుకున్న విగ్రహాలతో అనర్థాలు అన్నీ ఇన్నీ కావని, భక్తిభావం, సామాజిక బాధ్యతలకు సమ ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పాలని పర్యావరణ ప్రేమికులు పిలుపు నిస్తున్నారు.ఇప్పటికే కొద్ది సంవత్సరాలుగా జిల్లాలో మట్టి విగ్రహాలను ప్రతిష్టిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని వారి మార్గంలో నడవాలని భక్తులను కోరుతున్నారు.

- కేసముద్రం


- ఖర్చు తక్కువ... ప్రకృతికి మక్కువ...
- పీవోపీతో అనర్థాలు..వ్యాధుల వ్యాప్తి..
- మట్టి విగ్రహాల ప్రతిష్ఠాపనతో ఆదర్శంగా నిలుస్తున్న కొంతమంది
- అందరిలోనూ చైతన్యం రావాలని పర్యావరణ ప్రేమికుల పిలుపు

సెంటర్ స్ప్రెడ్‌లో...

వరంగల్ రేంజ్ సీఐల అంతర్మథనం

సెంటర్ స్ప్రెడ్‌లో...

- తమ భవితవ్యాన్ని తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధమైనట్లు సమాచారం
- పోలీసుశాఖలో చర్చోపచర్చలు



అక్షరాలా 27 ఏళ్లుగా అంకితభావంతో విధులు నిర్వర్తించినా పదోన్నతులు దక్కకపోవడంపై 1991 బ్యాచ్ ఎస్సైలు తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. తామంతా ప్రస్తుతం సీఐ హోదాకే పరిమితమవగా, తమకంటే జూనియర్‌లు అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలయ్యారని వారు ఆరోపిస్తున్నారు.. ఎందుకీ వివక్ష అని ప్రశ్నిస్తున్నారు.. చాలామంది సీఐలకు ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పదోన్నతులిచ్చి ఇప్పటికీ జీవో జారీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోం మంత్రిత్వ శాఖ స్పందించకుంటే మూకుమ్మడి సెలవులకూ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

- వరంగల్ అర్బన్ క్రైం.

భారీ చోరీ

- రూ.10లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరణ
- పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఘటన
- ఆదివారం తెల్లవారుజామునే దొంగతనం..?
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- త్వరలోనే కేసు ఛేదిస్తామన్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

3

శభాష్ వెంకటేష్..!

- నిజాయితీ చాటుకున్న పోస్టల్ ఉద్యోగి
- దొరికిన రూ.68వేల సొత్తు పోలీసుల సమక్షంలో బాధితులకు అప్పగింత
- అభినందించిన డీఎస్పీ, సీఐలు

3



కురవి మండలం నేరడ జడ్పీఎస్ఎస్‌లో 180 విద్యార్థులకు ఉన్న ఒకే మరుగుదొడ్డి

పాఠశాలల్లో మరుగుదొడ్ల చింత తీరినట్లే

- సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతీ పాఠశాలకు తప్పనిసరిగా మరుగుదొడ్లు
- ఈజీఎస్ నిధుల ద్వారా యూనిట్‌కు రూ.2నుంచి3లక్షలు కేటాయింపు
- మన జిల్లాకు 56మంజూరు

16

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మహబూబాబాద్‌లో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో రాజీవ్‌గాంధీ జయంతి కేక్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా భరత్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఆయన పాలనకాలంలో సాంకేతిక రంగాల్లో ముందడుగు వేసినట్లు చెప్పారు. దేశ కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. వారి ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, కౌన్సిలర్లు యాళ్ల పుష్పలత, పుచ్చకాయల కృష్ణ, చలమల నారాయణ, దల్‌సింగ్, ఖీలీల్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ ప్రసాద్, గుగులోతు వెంకట్, అప్పె వేణు, ఎమ్డీ హరు ణ్, సింగం మనోహర్, గాడిపెల్లి వెంక న్న, ఉప్పల వంశీ, వంగ వెంకటరమణ, పెండ్యాల శ్రీనివాస్,సుదర్శన్, రాంచంద్రు పాల్గొన్నారు. స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద భూక్య శ్రీను, లక్ష్మి దంపతులు అన్నదానం చేశారు.

వివిధ మండలాల్లో..

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. బయ్యారంలో కాంగ్రెస్ నేతలు ముసలయ్య, దామోదర్‌రెడ్డిలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. గార్లలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాధాకృష్ణ, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పయ్య ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. గూడూరు ప్రభుత్వాస్పత్రిలో మండల అధ్యక్షుడు కత్తిస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్ నేతృత్వంలో పండ్లు పంపిణీ చేశారు. కేసముద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోతు దస్రునాయక్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ మేకల వీరన్న ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. నర్సింహులపేటలో రాజీవ్ యువసేన జిల్లా అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్త బడి రెడీ

● మౌలిక వసతుల భవనంలోకి రామన్నపేట పీఎస్ విద్యార్థులు
● నేటి నుంచి తరగతులు ప్రారంభం ● ఆనందంలో విద్యార్థులు



మహబూబాబాద్ రామన్నపేట కాలనీలో నేటి నుంచి ప్రారంభం కానున్న ప్రాథమిక పాఠశాల

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : నేటి నుంచి రామన్నపేటలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో మౌలిక వసతులు లేవనే భయపడాల్సిన పనిలేదు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు రామన్నపేట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉన్న అద్దె భవనంలో 17 సంవత్సరాలుగా నడిపిస్తున్న సంగతి విదితమే. కాగా శనివారం ఆంధ్రజ్యోతి మెయిన్ పేజీలో 'భయం.. భయంగా ఆరు బయటకు' అనే వార్త ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ ప్రీతి మీనా అన్ని వసతులు ఉన్న భవనంలోకి పాఠశాలను తక్షణమే మార్చాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఆ దిశగా కసరత్తు చేసిన జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణమే అదే కాలనీలో ఉన్న భవనాన్ని చూసిన అధికారులు భవనానికి సున్నం, పేయింట్ వేసి నేటి(సోమవారం) నుంచి తరగతులు నిర్వహించేందుకు సిద్ధం చేశారు. పాఠశాలకు సొంత భవనం నిర్మించేవరకు అన్ని వసతులతో కూడిన భవనంలోనే విద్యా బోధన చేసే విధంగా విద్యాశాఖ అదికారులు ఏర్పాట్లు చేశారు. మండల విద్యాశాఖాధికారి వివేకానంద మాట్లాడుతూ... నేటి నుంచి నూతన పాఠశాలలోనే విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు.

నేడు మానుకోటలో టీ విద్యుత్ కార్మిక సంఘం సమావేశం

మహబూబాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 21న ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(హెచ్-58) సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి తెలిపారు. మహబూబాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ పేరిట సింగరేణి, ఆర్టీసీ తరహాలో విద్యుత్ శాఖలో కూడ సెప్టెంబర్ 8న ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. ఎన్నికలకు కార్మికులను సమాయత్తం చేయడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ హాజరవుతున్నారని సంఘం నాయకులు, విద్యుత్ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మల్లేష్ అనుభవాల నుంచే 'కుంపటి'

● అవమానాలను సవాళ్లుగా తీసుకుని జీవితంలో రాణించాలి
● కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్



మహబూబాబాద్‌లో కుంపటి కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అంపశయ్య నవీన్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మండవరాజు మల్లేష్ అనుభవాల నుంచే కుంపటి కవితా సంపుటి పుట్టిందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్. అంపశయ్య నవీన్ అన్నారు. మల్లేష్ కవిత్వం చైతన్యవంతమైన సమాజాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిరాణా వర్తక సంఘ భవనంలో దళిత బహుజన రచయితలు, కళాకారులు, మేధావుల ఐక్యవేదిక(ద.బ.ర.క.మే) ఆధ్వర్యంలో ఆదివారం కవి, గాయకుడు మండవరాజు మల్లేష్ రచించిన కుంపటి కవితా సంపుటి పుస్తకాన్ని డాక్టర్ అంపశయ్య నవీన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లేష్ నిజ జీవితంలో ఎదుర్కొన్న అవమానాలు, బాధలు, గాథలు, అణచివేత, కన్నీళ్ల అనుభవాల నుంచి పుట్టినదే ఈ 'కుంపటి' కవితా సంకలనమన్నారు. అందుకే ఈ కవితా సంపుటిని ప్రతీ ఒక్కరు చదివి అవగాహన చేసుకొని నిత్య జీవితానికి అనుసంధానం చేసుకొని అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. దారిద్ర్యం నుంచి రక్షించబడాలంటే ప్రతీ ఒక్కరు అవమానాలను సవాలుగా తీసుకుని జీవితంలో రాణించాలని కోరారు. శ్రమ జీవులతోనే ఉత్పత్తి జరుగుతుందన్నారు.

మానవుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా అంతరంగంలో మార్పు రావాలని అన్నారు. నేటి యువత ప్రేమ, మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ, త్యాగాన్ని కోరుకుంటుంది కానీ హత్యలను ప్రోత్సహించదన్నారు. అక్షరమే భవిష్యత్తుకు దోస్తి అని అన్నారు. పుస్తకాలు లేని ఇళ్లు ఆత్మలేని శరీరమన్నారు. ద.బ.ర.క.మే రాష్ట్ర అధ్యక్షుడు సీతారాములు అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆర్ సీతారాములు, బోలె షావలి, కూతురు సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, కొమిరె వెంకన్న, కుర్షిద్, దార్ల రాంచంద్రు, చందా శ్రీనివాస్, బండ వెంకన్న, గడ్డం రాజమౌళి, భరత్, మండవరాజు శ్రీనివాస్, ఎల్.వెంకన్న, మద్దెల రమేష్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ శక్తిగా టీమాస్ ఫోరం

రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు శ్రీరామ్ నాయక్



మహబూబాబాద్ టీమాస్ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్ నాయక్

మహబూబాబాద్ టౌన్ : తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీమాస్ ఫోరం ఎదుగుతుందని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు శ్రీరామ్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ తక్షశిల హైస్కూల్‌లో ఆదివారం టీ మాస్ ఫోరం జిల్లా సన్నాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలన సాగుతోందని హక్కుల సాధన, హామీల అమలుకు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి టీమాస్ వేదికగా ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక, సమగ్రాభివృద్ధికి ఐక్య పోరాటాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా గుని గంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుగ్గిళ్ల పీరయ్య, పిల్లి సుధాకర్, గుంజె హన్మంతు, ముత్తు దొర, సమేలు, భీమా నాయక్, బొడ్డుపల్లి ఉపేందర్, భాస్కర్ నాయక్, మంగిలాల్, సాదుల శ్రీనివాస్, కుర్ర మహేష్, గాడిపెల్లి ప్రమీల, లక్మన్‌నాయక్, గౌని వెంకన్న, అశోక్, సూర్నపు సోమయ్య, సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

● నేను సైతం వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా

మహబూబాబాద్ రూరల్ /బయ్యారం : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నేను సైతం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా అన్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి జిల్లాలోని 16 మండలాల్లో హరిత యాత్ర పేరిట సైకిల్‌పై తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు కురవి, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు మండలాల్లో సుమారు 83 గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించినట్లు చెప్పారు. మహబూబాబాద్ మండలం ముత్యాలమ్మ గూడెం ప్రభుత్వ గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు ఒక్కో మొక్కను నాటి వృక్షంగా అయ్యేంత వరకు సంరక్షిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడి నుంచి ఆదివారం రాత్రి బయ్యారానికి చేరుకున్నారు. బయ్యారంలో సలీమాకు మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హరిత హారంలో బాగస్వాములు కావాలనేదే తమ లక్ష్యమన్నారు. కాగా సలీమ హరిత దీక్ష బూని నేటికి 51వ రోజుకు చేరింది. ఆయా కార్యక్రమాల్లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, అజ్మీర లక్ష్మణ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. సాంబయ్య, ఉపాధ్యాయులు కిషన్‌నాయక్, వార్డెన్ కవిత, బొలగాని నరేష్, నాగుల్ మీరా, రామకృష్ణ, ముదాకర్, క్రిష్ణ పాల్గొన్నారు.



మహబూబాబాద్ మండలం ముత్యాలమ్మగూడెం ఆశ్రమ పాఠశాలలో మొక్కలపై అవగాహన కల్పిస్తున్న సలీమా

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతరావు



వైద్య శిబిరంలో బీపీ పరిక్షించుకుంటున్న లక్ష్మికాంతరావు

తొర్రూరు: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మి కాంతరావు కోరారు. ఆదివారం పట్టణ కేంద్రం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ యశోద హస్పిటల్, ఇన్ ఫిక్స్ అసోసియేషన్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్య శిబిరం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కెప్టెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు పేద, బడగు, బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుందన్నారు. ప్రజలు వైద్యుల సలహాలు,సూచనలను పాటించాలని కోరారు.

వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం : ఐవీ కృష్ణారావు

గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయిలో ఉచితమెగా వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు చేయడం అభినందనీయమని రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఐవీ కృష్ణారావు అన్నారు. ఆయన మాట్లాడుతు క్యాంపు ద్వారా అందే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మధుమేహం వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుంది : సుధాకర్‌రావు

సమాజంలో ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వల్ల మధుమేహం వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుందని ప్రముఖ వైద్యుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్.సుధాకర్‌రావు అన్నారు.

ఆహార నియమాలను పాటించడంతో పాటు ఒత్తిడిని జయించడం వల్ల వ్యాధులు దరిచేర వన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ పోలీసు ఏసీపీ పానుగంటి చంద్రమౌళి అధ్యక్షత వహించగా జేసీదామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణీ ఉషాదయాకర్‌రావు, యశోద ఆస్పత్రి గుండె వైద్య నిపుణులు కె. ప్రమోద్‌కుమార్, ఎంపీపీ కర్నె సోమయ్య, జడ్పీటీసీ జాటోతు కమలాకర్, ఇన్‌ఫిక్స్‌అసోసియేషన్ వ్యవస్థాపకుడు వింజమూరిసుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ ఎన్.కొమురయ్య, ఉపసర్పంచ్ దొంగరి రేవతి, హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి, రామచంద్రయ్యశర్మ, వాసుదేవ్, పినాక పాణి, అల్లాబాబు, ఎన్. శ్రీనివాస్, కత్తి రవీందర్, లేగల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శభాష్ వెంకటేష్..!

- దొరికిన రూ.68వేల సొత్తు పోలీసుల సమక్షంలో బాధితులకు అప్పగింత
- నిజాయితీ చాటుకున్న కాంట్రాక్ట్ పోస్టల్ ఉద్యోగి
- అభినందించిన డీఎస్పీరాజమహేంద్రనాయక్, సీఐలు



వెంకటేష్‌ను పూలమాలతో అభినందిస్తున్న డీఎస్పీ

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ ఆర్వోబీ రోడ్డుపై దొరికిన డబ్బులు, బంగారం నగలను పోలీసులకు అప్పగించి మానవత దృక్పథాన్ని చాటుకున్నాడు పోస్టల్ కాంట్రాక్ట్ ఉద్యోగి వెంకటేష్. డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని హాజింగ్‌బోర్డు కాలనీకి చెందిన షేక్.షరీఫ్, రేష్మా దంపతులు ఇద్దరు పిల్లలతో వారి స్వగ్రామమైన కురవి మండలం సూదనపల్లికి ఆర్వోబీ బ్రిడ్జిపై నుంచి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే బండికి సైడ్‌కు తగిలించిన సంచితోపాటు హ్యాండ్‌బ్యాగ్ కిందపడిపోయింది. ఇది గమనించకుండా వారు కురవి మండలం కందికొండ స్టేజీ వద్దకు చేరుకున్నారు. స్థానిక రాంచంద్రాపురం కాలనీకి చెందిన వేల్పుల వెంకటేష్ జిల్లా కేంద్రం శివారు బీసీ కాలనీలో ఉంటున్న తన స్నేహితుడి ఇంటికి అదే మార్గంలో వెళ్తున్నాడు. ఆర్వోబీ బ్రిడ్జిమీదకు రాగానే రోడ్డుపై సంచి కనబడింది. దీంతో సంచిని పరిశీలించాడు. అందులో డబ్బులతో పాటు బంగారు నగలు ఉన్నట్లు గుర్తించాడు. ఎవరియో పాపం అనుకుని సంచిలో ఉన్న ఓచిన్న పుస్తకంలో దొరికిన హైమావతి ఫోన్ నెంబర్‌కు కాల్ చేశాడు. ఆ వస్తువులు తమ ఇంటి పక్కనే ఉంటున్న షరీఫ్, రేష్మా దంపతులవని వారికి సమాచారం అందించింది. వెంటనే షరీఫ్ వెంకటేష్‌కు ఫోన్ చేసి ఆ సంచీ తమదేనని చెప్పాడు. దీంతో వెంకటేష్ సంచీని తీసుకెళ్లి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగిస్తానని, మీరు అక్కడికి రావాలని కోరాడు. సంచీలో ఉన్న రూ.48 వేలు, రూ.20 వేల విలువైన బంగారు నగలును డీఎస్పీ, సీఐ సమక్షంలో వెంకటేష్ వారికి అప్పగించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌నుడీఎస్పీ రాజమహేంద్రనాయక్, టౌన్‌సీఐ జబ్బార్ పూలమాలతో అభినందించారు.

పాకాల వాగులో మహిళ గల్లంతు



గూడూరు రూరల్ : మండలంలోని రాములుతండా శివారు చిర్రకుంటతండాకు చెందిన బానోత్ కౌసల్య పాకాల వాగులో గల్లతైంది. ఆదివారం తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం పాకాలవాగు అవతలివైపున ఉన్న తన పొలంలో కలుపుతీయడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తోంది. ఈక్రమంలో వాగుదాటేందుకు ప్రయత్నించగా నీటిప్రవాహంలో కొట్టుకుపోయింది. వర్షం నుంచి రక్షణగా కౌసల్య కప్పుకున్న ప్లాస్టిక్ కవర్‌ను వాగు ఒడ్డున తండావాసులు గుర్తించారు. దీంతో వాగులో ఆమె కోసం గాలింపులు ప్రారంభించారు. చిర్రకుంటకట్టు నుంచి గూడూరు మీదుగా మహబూబాబాద్ వరకు వెతికారు. అయినప్పటికీ ఆచూకి లభించలేదు. దీంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తన భార్య ఆచూకీ లభించడంలేదని ఆమె భర్త భంగ్యా గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీకి యత్నం

గార్ల : రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన మండలంలోని మర్రిగూడెం శ్రీవేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. ఆలయ ప్రధాన గేట్ తాళంను పగులగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు ఆలయ ప్రధాన ద్వారం తెరిచేందుకు విశ్వప్రయత్నం చేశారు. ఎంతకి తాళం పగలకపోగా అప్పుడే అటుగా పోలీస్ సెంట్రి వాహనం రావడంతో అక్కడి నుంచి దుండగులు జారుకున్నారు. తెల్లవారిన తర్వాత ఆలయ ప్రధాన పూజారీతో పాటు భక్తులు గుడి ప్రాంగణాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్సై వంశీధర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు సర్పంచ్ నందులాల్, ఎంపీటీసీ జాన్సీ, ఆలయ సంరక్షకుడు కస్నా నాయక్ ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఆస్పత్రి గేటు వద్ద గుర్తు వ్యక్తి(40) మృతి చెందాడు. ఆస్పత్రి సిబ్బంది కథనం ప్రకారం.. శనివారం రాత్రి ఓ వ్యక్తి ఆస్పత్రి గేటు వద్ద తిరుగుతూ కనిపించాడని తెలిపారు. అక్కడే గోడ పక్కన పడుకోవడంతో అతన్ని ఆస్పత్రిలో పడుకోమని చెప్పేందుకు సిబ్బంది వెళ్లగా అప్పటికే మృతిచెందిఉన్నాడని తెలిపారు. అయితే గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసి అనారోగ్యానికి గురై చనిపోయి ఉంటాడని సిబ్బంది భావిస్తున్నారు. మృతదేహం జిల్లా ఆస్పత్రి మార్చ్యూరీలో భద్రపరిచినట్లు తెలిపారు.

మిషన్ కాకతీయ పనులపై హైకోర్టులో పిల్

గార్ల : మండలంలో జరుగుతున్న మిషన్ కాకతీయ పనుల్లో ప్రజాధనం దుర్వినియోగంపై హైకోర్టులో పిల్ దాఖలు చేసినట్లు ఎంపీపీ వెంకట్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గోపాలపురం కొండలమ్మ చెరువు, బుద్దారం ఈదులకుంట పనుల్లో భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు నీటి పారుదలశాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు హై కోర్టు నోటీసులు జారీ చేసిందని, రెండు వారాల్లోగా పూర్తి స్థాయి నివేదికను కోర్టుకు సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

కేసముద్రం : మండలంలోని మహమూద్‌పట్నం శివారు ముత్యాలమ్మతండాలో శనివారం రాత్రి వాంకుడోత్ శిరీష మెడలోంచి గుర్తుతెలియని వ్యక్తులు 4 తులాల పుస్తెలతాడును అపహరించినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహిళ ఇంటి ముందు నిద్రిస్తుండగా రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మెడలోని పుస్తెలను లాక్కొని వెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.10లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీ

- పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఘటన
- ఆదివారం తెల్లవారుజామునే దొంగతనం..?
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు, క్లూస్‌టీంతో ఆధారాలు సేకరణ
- రెండు స్పెషల్ టీంలతో గాలింపు చర్యలు
- త్వరలోనే కేసు చేదిస్తామన్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్



వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్, సీఐ

మహబూబాబాద్ క్రైం : పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన అంకతి సురేందర్ ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున రూ.10 లక్షల విలువైన బంగారునగలు, వెండితో తయారు చేయించిన లక్ష్మీ విగ్రహం చోరీకి గురైనట్లు డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో అంకతి సురేందర్ మూడు రోజుల క్రితం చివరి శ్రావణ శుక్రవారం రోజు కావడంతో హైదరాబాద్‌లోని తన పెద్ద కుమార్తె సుష్మను పిలిపించి ఇంట్లో లక్ష్మీదేవి వ్రతం నిర్వహించారు. వ్రతం చేస్తున్న క్రమంలో ఇంట్లో ఉన్న 13 తులాల బొట్లోర్సా మూడు వరుసల గొలుసు, ఆరుతులాల గుండ్లహారం, రెండు తులాల సాధారణ గొలుసు, రెండు తులాల చేవికమ్మలు, బుట్టలు, రెండు తులాల చెంపచేరాలు, 5 తులాల నల్లపూసల గొలుసులు అమ్మవారికి అలంకరించారు. 8తులాల వెండితో లక్ష్మీదేవి విగ్రహాన్ని అమ్మవారి వద్ద ఉంచారు. హిందువుల సంప్రదాయం ప్రకారం లక్ష్మీదేవికి అలంకరించిన నగలు మూడు రోజుల వరకు అలాగే ఉంచాలి. ఆదివారం రోజు గడిస్తే నగలను అమ్మవారి విగ్రహం నుంచి తీసుకోనేవారు. శనివారం రాత్రి గీత పెద్ద కుమార్తె సుష్మ, చిన్న కుమార్తెతో పాటు12గంటల వరకు టీవీ చూస్తూ గడిపారు. అనంతరం సురేందర్ రాత్రి తెల్లవారుజామున 3గంటల వరకు టీవీ చూస్తూ మెలకువగానే ఉన్నాడు. ఆతర్వాత నిద్రకు ఉపక్రమించిన సురేందర్ తెల్లవారుజామున 6 గంటలకు బాత్‌రూంకు వెళ్లేందుకు బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే పూజగది తలుపులు తెరిచి ఉండడంతో అనుమానంతో గది దగ్గరికి వెళ్లి విగ్రహాలను పరిశీలించారు. విగ్రహానికి నగలు లేకపోవడంతో భార్య గీతను నగలు తీశావా..? అని అడిగాడు. దీంతో ఆమె తీయలేదని చెప్పడంతో అయోమయానికి గురయ్యి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఇంటికి ఎవరెవరు వచ్చారానే కోణంలో విచారణ చేపట్టామన్నారు. వరంగల్ నుంచి క్లూస్‌టీంను రప్పించి వివరాలను సేకరించారు. ఇప్పటికి కొంత సమాచారం లభించిందని, క్లూస్‌టీం సేకరించిన వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి త్వరలోనే కేసును చేదిస్తామని డీఎస్పీ తెలిపారు. టౌన్ సీఐ జబ్బార్, సీసీఎస్ ఎస్సై కనకయ్యతో కూడిన స్పెషల్ టీంలతో గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

రూ.65వేల విలువైన గుట్కాలు స్వాధీనం

తొర్రూరు: పట్టణ కేంద్రంలో గుట్కాలు తరలిస్తున్న ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన ఎండీ యాసిన్ నుంచి రూ.65వేల విలువైన సాగర్, ఖలేజా, అంబర్ ప్యాకెట్లను ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు తొర్రూరు సీఐ వి.చేరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేస్తుండగా యాసిన్‌పై అనుమానంతో తనిఖీలు చేయగా గుట్కాలు లభ్యమయ్యాయని వరంగల్ నుంచి ఖమ్మం తరలిస్తున్నట్లు వెల్లడించారన్నారు. కార్యక్రమంలో ఎస్సై డి.రమణమూర్తి పాల్గొన్నారు.

బాలుడి అప్పగింత

కురవి : మండల కేంద్రంలో తప్పిపోయిన వికలాంగ బాలుడిని స్థానిక పోలీసులు ఆదివారం తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బానోత్ శివలాల్ కుమారుడితో కలిసి కురవి శ్రీవీరభద్రస్వామి ఆలయానికి ఆదివారం ఉదయం వచ్చాడు. నల్లెల టేకులతండాలో తెలిసిన వారు ఉండగా బాలుడిని ఆలయం దగ్గరలో ఉన్న హోటల్‌లో వదిలివెళ్లాడు. బాలుడు కాసేపు హోటల్ కూర్చోని బయలకు వెళ్లాడు. ఈక్రమంలో బాలుడిని గమనించిన ఆటోడ్రైవర్లు బాలుడు ఎక్కడ నుంచి వచ్చాడో సమధానం చెప్పక పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. సాయంత్రం వచ్చిన శివలాల్‌కు బాలుడు హోటల్ వద్ద కనిపించకపోవడంతో ఆందోళన చెంది ఆటోడ్రైవర్లనడగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్నాడనడంతో అక్కడికి వెళ్లడంతో ఎస్సై అశోక్ బాలుడిని అప్పగించారు.

ఇంటికన్నె కాంగ్రెస్ అధ్యక్షుడిగా మురళి

కేసముద్రం : మండలంలోని ఇంటికన్నె కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా అంబాల మురళీగౌడ్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూ నాయక్ ఆదివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా కాసాని యాకయ్య, భూక్య ఉపేందర్, కార్యదర్శులుగా వర్ధెల్లి హనుమయ్య, కొల్లూరి స్వామి, ప్రచార కార్యదర్శిగా రాజుల పాటి ఉప్పలయ్య, కోశాధికారిగా కేతిరి ఉప్పలయ్య, ముఖ్య సలహాదారులుగా రాజుల పాటి కట్టయ్య, చెలగొలి వెంకటేష్, బుర్ర యాకయ్య, గాదె శ్రీనివాస్, చీపిరి కొమురయ్యలను నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



ఆత్మవిశ్వాసం పెంపొందించే విద్యాబోధన చేయాలి

విలువలతో కూడిన విద్యతోనే నవ సమాజ నిర్మాణం ● లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ పి.సంపత్‌రెడ్డి



లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా విద్యాబోధన జరిగినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ పి.సంపత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవన్‌లో లయన్స్ క్వెస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఆదివారం శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్‌క్లబ్ స్థాపించినప్పటి నుంచి పాఠశాలలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సామాజిక సేవలో ముందుంటోందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో పాఠశాల స్థాయి నుంచే వారికి గుణాత్మక, నైపుణ్యత కలిగిన విద్యనందించేందుకు ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు 11 నుంచి 15 సంవత్సరాల మధ్య చెడు అలవాట్లకు లోనయ్యే ప్రమాదం ఉన్నందున ఆ వయస్సులో వారికి సన్మార్గంలో నడిచే విధంగా మార్గనిర్దేశనం చేయాలన్నారు. ప్రమాదకర విషయాలకు దూరంగా ఉండే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు నిజజీవితంలో కూడా రాణించే విధంగా ఉన్నత మైన సలహాలు, సూచనలు చేయాలన్నారు.

పీఎస్ శర్మ ఉపాధ్యాయులకు విలువలతో కూడిన శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ముగింపు సమావేశంలో లయన్స్ క్వెస్ట్ చైర్మన్ సయ్యద్ ఇక్బాల్ మోహినోద్దీన్, కోఆర్డినేటర్ అజిత్ కుమార్, క్వెస్ట్ సభ్యులు బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, యాదగిరిరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ బి.వీరన్న, కోశాధికారి నాగరాజు, సభ్యుడు డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానుకోట క్రీడా కీర్తిని ప్రపంచానికి చాటాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



జాతీయ స్థాయి కరాటే చాంపియన్ విజేతలను అభినందస్తున్న సీపీఎం నేతలు

మహబూబాబాద్ టౌన్ : క్రీడలకు పుట్టినిల్లు మానుకోట అని, ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్ది ఉన్నత స్థానాల్లో నిలిపిన ఈ ప్రాంత కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. వరంగల్‌లో ఈనెల 13న జరిగిన 4వ జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మహబూబాబాద్‌కు చెందిన అన్నదమ్ములు తేజావత్ మనోప్రసన్న, శివరామ్‌లు స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలను సాధించారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సీపీఎం నేతలు ఆదివారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. వారు మరిన్ని విజయాలు సొంతం చేసుకుని ఉన్నత శిఖరాల్లో నిలవాలన్నారు. అనంతరం కోచ్ వీరునాయక్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి సమ్మెట రాజమౌళి, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, రవినాయక్, దాహిద్ పాల్గొన్నారు.

'భగీరథ' పనుల్లో కల్వర్టు ధ్వంసం

కేసముద్రం : రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులతో కల్వర్టులు ధ్వంసమవుతున్నాయి. మండలంలోని వెంకటగిరి గ్రామ సూరారం చెరువు మత్తడి నీరు వెళ్లే కల్వర్టు ను భగీరథ పనుల్లో పైపులైను వేసేందుకు తవ్వేశారు. దీంతో ఈ కల్వర్టుకు మరో వైపున ఉండే పొలాలకు సాగునీరందే పరిస్థితి లేదని ఎంపీటీసీ మర్రి నారాయణ రావు, కంచె గౌరయ్య, దుండి మధుకర్, ఎలుక రాంరెడ్డి, నర్సయ్యలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ధ్వంసమైన కల్వర్టును వారు పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ అధి కారులకు ఈ విషయంపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వెంటనే కల్వర్టును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. మరోవైపు డబుల్‌రోడ్డు మంజూరయ్యే ఈ రోడ్డు లో 13 అడుగుల దూరంలో పైపులైను వేయాల్సి ఉండగా రోడ్డు వెంటే వేస్తున్నారని ఎంపీటీసీ ఆరోపించారు.

బాధిత కుటుంబానికి పీఆర్టీయూ ఆర్థిక సహాయం

నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు గుండె పాక శివలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు మద్ది లింగమూర్తి, నర్సింహరెడ్డి, యుగేందర్, లక్ష్మణ్, బిక్కు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

'కురుక్షేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేయాలి'

కొత్తగూడ : కురుక్షేత్ర సమీకృత యువజన గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేయాలని ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు గూడురు విజయ్‌కుమార్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆ సంస్థ జిల్లా ఇన్‌చార్జిగా మండలానికి చెందిన బానోత్ రంజిత్ కుమార్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు బానోత్ రంజిత్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొంటి అనిల్, రాజేష్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

'బలపాల' అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం

కురవి : కురవి మండలం బలపాల అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్య వర్గాన్ని ఆదివారం గ్రామపెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొల్లపల్లి రజినీకాంత్, ప్రధానకార్యదర్శిగా ఐతం ప్రసాద్, కోశాధికారి పి.నాగరాజు, సహాయకార్యదర్శిగా సీహెచ్. జగదీష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొండమీది మదన్, జల్లిపల్లి మైసయ్య, కె.వెంకన్న, రామకోటి, నర్సయ్య, ప్రభాకర్, దైద వెంకటేశ్వర్లు, ఐతం వెంకటేశ్వర్లు, ఎల్లయ్య పాల్గొన్నారు.

సాక్షర భారత్ అభ్యాసకులకు పరీక్షలు

నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేంద్రంతోపాటు ఎర్రబెల్లిగూడెం, చిన్ననాగారం, బ్రాహ్మణ కొత్తపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఆదివారం సాక్షర భారత్ అభ్యాసకులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 175 మంది పరీక్షలు రాసినట్లు ఎంసీవో యాకాంబ్రం తెలిపారు. కార్యక్రమంలో సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లు పెరమాండ్ల రామతార, లక్ష్మయ్య, శోభారాణి, ఉపేందర్, శైలజ, వల్లెపు శైలజ పాల్గొన్నారు.

గిరిజనులపై పోలీసుల దాడులు ఆపాలి

ఎన్డీ జిల్లా నాయకురాలు పద్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీ జిల్లా నాయకురాలు పద్మ

మహబూబాబాద్ రూరల్ : గిరిజనులపై పోలీసు దాడులను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు ఊకె పద్మ అన్నారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మ మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ, గిరిజనులు నివసిస్తున్న గుండాల మండలం పొట్టిరెడ్డిగూడెం, ఇల్లందు మండలం ఎల్లాపురంలో శనివారం రాత్రి పోలీసులు సోదాలు నిర్వహించి వారిని భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ దళకమాండర్ సూర్యం రమేష్ అలియాస్ లింగన్న అచూకీ చెప్పాలంటూ గిరిజనులను వేధిస్తున్నారని చెప్పారు. భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం పనిచేస్తున్న న్యూడెమోక్రసీ పార్టీని పోలీసులు టార్గెట్ చేశారన్నారు. తక్షణమే గిరిజనులపై దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్కే బాబన్న, యాకయ్య, శేషు పాల్గొన్నారు.

చిన్ననాగారంలో మేకల చోరీ

నెల్లికుదురు : మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఈ నెల 18న మేకల చోరీ జరిగినట్లు ఎస్సై గోదరి రాజుకుమార్ తెలిపారు. కంబం సుధాకర్‌కు చెందిన 3 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని, వాటి విలువ రూ 30 వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు బాధితుడు సుధాకర్ ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యాఘాతంతో పాడి గేదెల మృతి

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రం శివారు ఏటి గడ్డతండా వద్ద వ్యవ సాయ బావివైపు వెళ్లే విద్యుత్ వైర్లు తెగిపడి రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. స్థానికుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని గాయత్రిగుట్ట ప్రాంతంలో నివాస ముంటున్న కొండ భిక్షానికి చెందిన రెండు పాడి గేదెలు ఏటిగడ్డ పక్కన గల భూముల్లో ఆదివారం మేత మేస్తుండగా విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తెగి వాటిపై పడ్డాయి. దీంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బాధిత రైతు రెండు గేదెల విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని చెప్పారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సింగం కష్ణమార్తి, జిన్నారెడ్డి వసంత్‌లు రైతును ఓదార్చారు.

'స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలి'

డోర్నకల్ : డోర్నకల్ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ డీపీవో దేవన్‌రెడ్డి సూచించారు. డోర్నకల్‌లో ఆదివారం స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించిన అనంతరం రైల్వే అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాట్ ఫాంపై ఉన్న చెత్త, చెదారాన్ని కుండీల్లో వేయాలని సూచించారు. ప్రయాణికులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ హరిరాంనాయక్, ఆర్పీఎఫ్ ఎస్సై సుధాకర్‌రావు, ఏడీఈ ఎన్. మహేంద్రసింగ్, పీడబ్ల్యూఐ నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ సురేష్‌కుమార్, శోభన్‌ప్రసాద్, దారునాయక్, తేజావత్ లచ్చునాయక్, కె.శ్రీనివాస్, రైల్వే డాక్టర్ సునిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్‌లో రైల్వే అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీనియర్ డీపీవో దేవన్‌రెడ్డి

ఇంటికన్నె కాంగ్రెస్ అధ్యక్షుడిగా మురళి

కేసముద్రం : మండలంలోని ఇంటికన్నె కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా అంబాల మురళీగౌడ్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూ నాయక్ ఆదివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా కాసాని యాకయ్య, భూక్య ఉపేందర్, కార్యదర్శులుగా వర్థెల్లి హనుమయ్య, కొల్లూరి స్వామి, ప్రచార కార్యదర్శిగా రాజుల పాటి ఉప్పలయ్య, కోశాధికారిగా కేతిరి ఉప్పలయ్య, ముఖ్య సలహాదారులుగా రాజుల పాటి కట్టయ్య, చెలగొలి వెంకటేష్, బుర్ర యాకయ్య, గాదె శ్రీనివాస్, చీపిరి కొమురయ్యలను నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



ఆత్మవిశ్వాసం పెంపొందించే విద్యాబోధన చేయాలి

విలువలతో కూడిన విద్యతోనే నవ సమాజ నిర్మాణం ● లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ పి.సంపత్‌రెడ్డి



లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా విద్యాబోధన జరిగినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ పి.సంపత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవన్‌లో లయన్స్ క్వెస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఆదివారం శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్‌క్లబ్ స్థాపించిన పుటి నుంచి పాఠశాలలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సామాజిక సేవలో ముందుంటోందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో పాఠశాల స్థాయి నుంచే వారికి గుణాత్మక, నైపుణ్యత కలిగిన విద్యనందించేందుకు ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు 11 నుంచి 15 సంవత్సరాల మధ్య చెడు అలవాట్లకు లోనయ్యే ప్రమాదం ఉన్నందున ఆ వయస్సులో వారికి సన్మార్గంలో నడిచే విధంగా మార్గనిర్దేశనం చేయాలన్నారు. ప్రమాదకర విషయాలకు దూరంగా ఉండే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు నిజజీవితంలో కూడా రాణించే విధంగా ఉన్నత మైన సలహాలు, సూచనలు చేయాలన్నారు.

పీఎస్ శర్మ ఉపాధ్యాయులకు విలువలతో కూడిన శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ముగింపు సమావేశంలో లయన్స్ క్వెస్ట్ చైర్మన్ సయ్యద్ ఇక్బాల్ మోహినోద్దీన్, కోఆర్డినేటర్ అజిత్ కుమార్, క్వెస్ట్ సభ్యులు బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, యాదగిరిరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ బి.వీరన్న, కోశాధికారి నాగరాజు, సభ్యుడు డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానుకోట క్రీడా కీర్తిని ప్రపంచానికి చాటాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



జాతీయ స్థాయి కరాటే చాంపియన్ విజేతలను అభినందస్తున్న సీపీఎం నేతలు

మహబూబాబాద్ టౌన్ : క్రీడలకు పుట్టినిల్లు మానుకోట అని, ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్ది ఉన్నత స్థానాల్లో నిలిపిన ఈ ప్రాంత కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. వరంగల్‌లో ఈనెల 13న జరిగిన 4వ జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మహబూబాబాద్‌కు చెందిన అన్నదమ్ములు తేజావత్ మనోప్రసన్న, శివరామ్‌లు స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలను సాధించారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సీపీఎం నేతలు ఆదివారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. వారు మరిన్ని విజయాలు సొంతం చేసుకుని ఉన్నత శిఖరాల్లో నిలవాలన్నారు. అనంతరం కోచ్ వీరునాయక్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి సమ్మెట రాజమౌళి, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, రవినాయక్, దాహిద్ పాల్గొన్నారు.

'భగీరథ' పనుల్లో కల్వర్టు ధ్వంసం

కేసముద్రం : రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులతో కల్వర్టులు ధ్వంసమవుతున్నా యి. మండలంలోని వెంకటగిరి గ్రామ సూరారం చెరువు మత్తడి నీరు వెళ్లే కల్వర్టు ను భగీరథ పనుల్లో పైపులైను వేసేందుకు తవ్వేశారు. దీంతో ఈ కల్వర్టుకు మరో వైపున ఉండే పొలాలకు సాగునీరందే పరిస్థితి లేదని ఎంపీటీసీ మర్రి నారాయణ రావు, కంచె గౌరయ్య, దుండి మధుకర్, ఎలుక రాంరెడ్డి, నర్సయ్యలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ధ్వంసమైన కల్వర్టును వారు పరిశీలించారు. ఆర్ అండ్‌బీ అధి కారులకు ఈ విషయంపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వెంటనే కల్వర్టును పునర్‌నిర్మించాలని డిమాండ్ చేశారు. మరోవైపు డబుల్‌రోడ్డు మంజూరయ్యే ఈ రోడ్డులో 13 అడుగులదూరంలో పైపులైనువేయాల్సి ఉండగా రోడ్డువెంటే వేస్తున్నారని ఎంపీటీసీ ఆరోపించారు.

బాధిత కుటుంబానికి పీఆర్టీయూ ఆర్థిక సహాయం

నెల్లికుదురు : మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు గుండె పాక శివలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు మద్ది లింగమూర్తి, నర్సింహరెడ్డి, యుగేందర్, లక్ష్మణ్, బిక్కు, గంగాధర్ పాల్గొన్నారు

సాక్షర భారత్ అభ్యాసకులకు పరీక్షలు

నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేంద్రంతోపాటు ఎర్రబెల్లిగూడెం, చిన్ననాగారం, బ్రాహ్మణ కొత్తపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఆదివారం సాక్షర భారత్ అభ్యాసకులకు ఎన్‌ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 175 మంది పరీక్షలు రాసినట్లు ఎంసీవో యాకాంబ్రం తెలిపారు. కార్యక్రమంలో సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లు పెరమాండ్ల రామతార, లక్ష్మయ్య, శోభారాణి, ఉపేందర్, శైలజ, వల్లెపు శైలజ పాల్గొన్నారు.

సరిహద్దుల సూచిక బోర్డు ఏర్పాటు

దంతాలపల్లి: మండలంలోని 367వ జాతీయ రహదారిపై దంతాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిని సూచిస్తు ఆదివారం తొర్రూరు డీఎస్పీ రాజారత్నం బోర్డును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ప్రజలు రానున్న వినాయక చవితి, బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. సీఐ చేరాలు, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమరశంఖం సభకు తరలిన ఉపాధ్యాయులు

దంతాలపల్లి: హైదరాబాద్‌లో టీసీపీఎస్సీఏ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తోన్న సమర శంఖం సభకు మండలం నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, సంజయ్, హఫీజ్, రంజాన్, యాకయ్య, మధు, విజయ్‌కుమార్, బాలాజీ, పాల్గొన్నారు.

'అమ్మఒడి'లో పండ్ల పంపిణీ

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని అమ్మఒడి అనాథ శరణాలయంలో ఆదివారం రెడ్యానాయక్ జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు దుండి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వెంకటరాములు పండ్లు పంపిణీ చేశారు.

గిరిజనులపై పోలీసుల దాడులు ఆపాలి

ఎన్డీ జిల్లా నాయకురాలు పద్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీ జిల్లా నాయకురాలు పద్మ

మహబూబాబాద్ రూరల్ : గిరిజనులపై పోలీసు దాడులను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు ఊకె పద్మ అన్నారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మ మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ, గిరిజనులు నివసిస్తున్న గుండాల మండలం పొట్టిరెడ్డిగూడెం, ఇల్లందు మండలం ఎల్లాపురంలో శనివారం రాత్రి పోలీసులు సోదాలు నిర్వహించి వారిని భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ దళకమాండర్ సూర్యం రమేష్ అలియాస్ లింగన్న అచూకీ చెప్పాలంటూ గిరిజనులను వేధిస్తున్నారని చెప్పారు. భూ మికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం పనిచేస్తున్న న్యూడెమోక్రసీ పార్టీని పోలీసులు టార్గెట్ చేశారన్నారు. తక్షణమే గిరిజనులపై దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్కే బాబన్న, యాకయ్య, శేషు పాల్గొన్నారు.

చిన్ననాగారంలో మేకల చోరీ

నెల్లికుదురు : మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఈ నెల 18న మేకల చోరీ జరిగినట్లు ఎస్సై గోదరి రాజుకుమార్ తెలిపారు. కంబం సుధాకర్‌కు చెందిన 3 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని, వాటి విలువ రూ 30 వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు బాధితుడు సుధాకర్ ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యాఘాతంతో పాడి గేదెల మృతి

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రం శివారు ఏటి గడ్డతండా వద్ద వ్యవ సాయ బావివైపు వెళ్లే విద్యుత్ వైర్లు తెగిపడి రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. స్థానికుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని గాయత్రిగుట్ట ప్రాంతంలో నివాస ముంటున్న కొండ భిక్షానికి చెందిన రెండు పాడి గేదెలు ఏటిగడ్డ పక్కన గల భూముల్లో ఆదివారం మేత మేస్తుండగా విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తెగి వాటిపై పడ్డాయి. దీంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బాధిత రైతు రెండు గేదెల విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని చెప్పారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సింగం కష్ణమూర్తి, జిన్నారెడ్డి వసంత్‌లు రైతును ఓదార్చారు.

'స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలి'

డోర్నకల్ : డోర్నకల్ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ డీపీవో దేవన్‌రెడ్డి సూచించారు. డోర్నకల్‌లో ఆదివారం స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించిన అనంతరం రైల్వే అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాట్ ఫాంపై ఉన్న చెత్త, చెదారాన్ని కుండీల్లో వేయాలని సూచించారు. ప్రయాణికులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ హరిరాంనాయక్, ఆర్పీఎఫ్ ఎస్సై సుధాకర్‌రావు, ఏడీఈ ఎన్. మహేంద్రసింగ్, పీడబ్ల్యూఐ నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ సురేష్‌కుమార్, శోభన్‌ప్రసాద్, దారునాయక్, తేజావత్ లచ్చునాయక్, కె.శ్రీనివాస్, రైల్వే డాక్టర్ సునిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్‌లో రైల్వే అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీనియర్ డీపీవో దేవన్‌రెడ్డి

1200 మొక్కల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారంలో భాగంగా జీవవైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 1200 టేకు మొక్కలను జిల్లా కేంద్రంలో పంపిణీ చేసినట్లు కమిటీ కోఆర్డినేటర్ ద్రైద వెంకన్న అన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జీవవైవిధ్య కమిటీ పనిచేస్తోందని, అందులో భాగంగానే ఆటోలో మొక్కలు తీసుకుని ఇంటింటికి పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరు ఇళ్లల్లో రెండు పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, మల్లేష్, రాము, నాగేందర్, సారయ్య, ఈర్య, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య



మహబూబాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య

మహబూబాబాద్ రూరల్ : బీజేపీ కార్యక ర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభి వృద్ధికి పా టుపడాలని జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ.. అన్ని బూత్ కమిటీలను వేసి రానున్న మునిసిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అండర్‌బ్రిడ్జిలో చినుకు పడితే బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అత్యధిక గిరిజనులున్న మానుకోటలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, శ్యాంసుందర్‌శర్మ, రమేష్‌నాయక్, సందీప్, మహేష్, శశికర్, పృథ్వీరాజ్, దేవేందర్‌రావు, బసవయ్య, సురేందర్, రాజు పాల్గొన్నారు.

శిలాఫలకం వేశారు.. రోడ్డు వేయడం మరిచారు



ధర్మన్నకాలనీలో శిలాఫలకం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు, స్థానికులు

మహబూబాబాద్ టౌన్ : మహబూబాబాద్ పట్టణ శివారు ధర్మన్నకాలనీ నుంచి కస్తూర్బా పాఠశాల వరకు ఎమ్మెల్యే సీడీఎఫ్ రూ. 5లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతామని శిలాఫలకం వేసి ప్రారంభించి రోడ్డును వేయడం మరిచారని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. ధర్మన్న కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో శిలాఫలకం వద్ద ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ గత సంవత్సరం మేలో ధర్మన్న కాలనీ నుంచి కస్తూర్బా పాఠశాల వరకు రూ. 5 లక్షలతో రోడ్డు వేస్తామని ఎమ్మెల్యే శంకర్‌నాయక్, అధికారులు శంకుస్థాపన చేశారని ఇంతవరకు రోడ్డును నిర్మించకపోవడంతో విద్యార్థినులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 20 జూన్ 2016లో కాకతీయ కాలనీ నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి మధ్యలోనే వదిలివేశారని పేర్కొన్నారు. సదరు రెండు రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెరుగుకుమార్, మంద శంకర్, బొళ్ల కిష్టయ్య, రేష్మ, శ్రీశైలం, పాష, అలీమా, రాజు, రాములు, ఉపేందర్, మాధవి, శ్రీను, రమణ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు



ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కురవి వీరభద్రస్వామి దేవాలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్



ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మానుకోట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మల్లెపాక పూజిత మధు

చిన్నగూడూరు : డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు మండలంలోని ఉగ్గంపల్లి శివారు మచ్చతండాలో ఘనంగా జరిగాయి. మహబూబాబాద్, డోర్నకల్ మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్, లక్ష్మి దంపతులు తొలుత కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు తీసుకువచ్చిన కేక్‌లను కట్ చేసి రెడ్యాకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డీఎస్. రవిచంద్ర, కురవి వీరభద్ర ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపాక పూజిత మధు, జడ్పీటీసీలు కేశబోయిన స్వరూప, కోటిలింగం, ఎంపీపీ మేకపోతుల రమ్య, మాదలావణ్య, గార్ల సత్తిరెడ్డి, వాంకుడోతు వీరన్న, డీఎస్, క్రిష్ణ, కాల సురందర్‌జైన్, శెట్టి అమరేందర్, మహబూబాబాద్ రోటరీ క్లబ్ చైర్మన్ మూల మురళీధర్ రెడ్డి, టేకుల యాదగిరెడ్డి రెడ్డి, వైనం దేవేందర్, మండల కో ఆప్షన్ సభ్యుడు అయూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'జంతర్‌మంతర్' ధర్నాకు తరలిన జేఏసీ నేతలు



మహబూబాబాద్ నుంచి ఢిల్లీకి తరలివెళ్తున్న జేఏసీ నేతలు

మహబూబాబాద్ టౌన్ : రాష్ట్రంలో దళిత, గిరిజనులపై దాడులు, హైదరాబాద్‌లో ధర్నాచౌక్ ఎత్తివేతను నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈనెల 21,22,23 తేదీల్లో జరిగే ధర్నాకు మానుకోట నుంచి జేఏసీ నేతలు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకుడు శంతన్‌రామారాజు మాట్లాడుతూ కోటి ఆశలతో నాలుగున్నర కోట్ల ప్రజలు కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకుంటే పాలకుల తీరుతో వారి ఆశలు అడియాశలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు దళిత, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని ఖండించాలన్నారు. పాలకుల తీరుపై పోరాడుతున్న ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నాయకుల గొంతులను నొక్కుతున్నారని విమర్శించారు. సామాజిక తెలంగాణ కోసం ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీకి తరలిన వారిలో డాక్టర్ పరికిపండ్ల అశోక్, గంగరబోయిన మల్లయ్య, సోమారపు వీరాస్వామి, మహంకాళి వీరన్న, రంజిత్ ఉన్నారు.

రాజీవ్‌గాంధీ ఆలోచనతోనే సాంకేతిక విప్లవం

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కేసముద్రం : మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ ఆలోచనతోనే దేశంలో సాంకేతిక విప్లవం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దస్రూనాయక్ కొనియాడారు. కేసముద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, బానోత్ చిన్నవెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, భూమాటి పురుషోత్తం, అంగోత్ వీరన్న, బాలు, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ...

విలేజి కేసముద్రంలో ఉపసర్పంచ్ మేకల వీరన్న, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్నల ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామడుగు వెంకటాచారి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సత్తిరెడ్డి, సురేందర్, శ్రీశైలం, లక్కాకుల నర్సయ్య, తోట శ్రీను, జనార్దన్, సాయిలు, సాహెబ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ సీతారాంనాయక్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలో ఆదివారం ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానుకోట పాత బజారులో మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి పద్మజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. చిన్నారి పూజిత కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బుల్లెట్ ఇమాం, జమీల్, శ్రీకాంత్, అజయ్, సురేష్, వసంత్, ప్రశాంత్, లలిత, సునిత, ప్రమీల, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

- ఎంపీ సీతారాం పీఏ కొండిసాయి కిరణ్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ఎంపీ పేరిట పూజలు చేయించారు. రాంచంద్రపురం కాలనీలోని కృప అనాథాశ్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు.

సింగారంలో వైభవంగా తీజ్ వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం సింగారం గ్రామ శివారు వెంకట్రామతండాలో ఆదివారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంచెపై బుట్టలో గోధుమనారు పోసి 9 రోజుల పాటు వేడుకలను నిర్వహించారు. చివరి రోజున ఆ బుట్టలతో గ్రామంలో డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపులో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా తీజ్ వేడుకలు నిలుస్తాయన్నారు. గిరిజనులంతా ప్రతియేటా ఒకేరోజు తీజ్ వేడుకలు జరుపుకునేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. వేడుకల్లో బోడ లక్ష్మణ్‌నాయక్, భూక్య ప్రవీన్, భీమా నాయక్, దారావత్ భాస్కర్‌నాయక్, గంగుల శ్రీనివాస్, గిరిజన యువతీ, యువకులు పాల్గొన్నారు.



సింగారంలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

'అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్య తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామ సొసైటీలో అక్రమాలకు పాల్పడిన పూర్వ సొసైటీ కార్యదర్శి, సిబ్బందిపై చర్య తీసుకోవాలని ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి ఎస్‌కె. తాజ్‌పాషా, పీవైఎల్ డివిజన్ అధ్యక్షుడు సామ పాపయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మల్యాల సొసైటీ పరిధిలో రైతులకు తెలియకుండా వారి పేర్లతో కాగితాలు సృష్టించి పేరిట అప్పులు తీసుకున్నారని ఆరోపించారు. సొసైటీలో రైతులు తీసుకున్న అప్పులు చెల్లించలేదని, కొత్త అప్పులను బ్యాంకు అధికారులు నిలిపివేయడంతో అసలు వాస్తవాలు బయటకు వచ్చాయన్నారు. ఇప్పటికైనా అధికారులపై చర్యలు తీసుకుని తక్షణమే రైతులకు రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి
తొర్రూరు
5
మహబూబాబాద్‌। సోమవారం 21 ఆగస్టు 2017
తొర్రూరు । నర్సింహులపేట। దంతాలపల్లి । పెద్ద వంగర। మరిపెడ । చిన్నగూడూరు।

సబ్సిడీ గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు

తొర్రూరు: గుడుంబా ఆధారితులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను విక్రయిస్తే తొర్రూరు ఎక్సైజ్ సీఐ కిషన్ తెలిపారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో దంతాలపల్లి 12, నర్సింహులపేట 05, పెద్దవంగర 02 గొర్రెల యూనిట్లను అందించామన్నారు. గ్రామాల్లో కొంత మంది వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిని నమ్మవద్దని కోరారు. ఎవరైనా డబ్బులు అడిగితే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. గొర్రెల పంపిణీలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంపిణీ చేశామన్నారు. గొర్రెలను పెంచుకొని స్వయం ఉపాధి పొందాలని కోరారు.

పొంగి పొర్లుతున్న ఆకేరు వాగు..


గుర్తూరు ఆనకట్ట వద్ద మత్తడి పోస్తున్న దృశ్యం

తొర్రూరు: మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని గుర్తూరుగ్రామసమీపంలో ఆకేరువాగుపై నిర్మించిన ఆనకట్ట భారీగా వర్షపునీరు చేరుకోవడంతో కట్టపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. సమీపంలోని గ్రామ ప్రజలు మత్తడి పోస్తున్న నీటిని చూడడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. కొంత మంది చేపల వేట కొనసాగిస్తున్నారు.

ఉత్సవాల నిర్వహణకు అనుమతి తీసుకోవాలి

నర్సింహులపేట: ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలకు పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై సీహెచ్. నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కొనసా..గుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణాలు

నాలుగేళ్లుగా పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట: మండలంలో నాలుగేళ్లుగా అంగన్‌వాడీ సెంటర్ల సొంత భవనాల నిర్మాణం కొనసాగుతునేవుంది. కొన్ని సెంటర్ల భవనాలు అంపూర్తిగా ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండలంలోని 10 గ్రామాల్లో నర్సింహులపేట, కౌసల్యదేవిపల్లి, పెద్దనాగారం సెక్టార్ల పరిధిలో సుమారు 65 అంగన్‌వాడీసెంటర్లు నిర్వహిస్తున్నారు. వీటిల్లో 7 సెంటర్లకు పక్కా భవనాలు ఉండగా కౌసల్యదేవిపల్లి, రూప్లాతండ, బొజ్జన్నపేట భీమ్లాతండ, పెద్దనాగారం అమర్‌సింగ్‌తండాల పరిధిలోని సెంటర్లకు పక్కా భవనాలు లేవు. ఈసెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలనే ఉద్దేశ్యంతో 2012-13 సంవత్సరంలో బీఆర్‌జీఎఫ్ నిధుల నుంచి ఒక్కో భవనానికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. కౌసల్యదేవిపల్లిలో పిల్లర్లపై కప్పు పడగా, బొజ్జన్నపేట భీమ్లాతండలో పిల్లర్లు నిర్మించారు. అమర్‌సింగ్‌తండాలో భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఏళ్ళ తరబడి అంగన్‌వాడీ సెంటర్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.


పిల్లర్లకే పరిమితమైన భీమ్లాతండా అంగన్‌వాడీ కేంద్రం భవనం

ప్రభుత్వం నుంచి సకాలంలో అద్దె నిధులు మంజూరు కాకపోవడంతో అంగన్‌వాడీ టీచర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేశారు. ఇప్పటికైనా పాలకులు చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ బిల్లులు చెల్లించాలి

మరిపెడ: పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను తక్షణమే చెల్లించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య రాంమూర్తినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇందిరమ్మ ఇళ్లపథకంలో నిరుపేదలు నిర్మించుకున్న ఇళ్ల బిల్లులు రాక లబ్దిదారులు అప్పుల పాలయ్యారన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం స్పందించి బిల్లుల్ని మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో భద్రునాయక్, బిచ్యానాయక్, భావ్‌సింగ్, శంకర్‌నాయక్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

రేపు ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఎంపికలు

నర్సింహులపేట: మండలకేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఈనెల22న ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంపికలో అండర్-14, అండర్-17 విభాగాలలో బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు జరుగుతాయన్నారు. క్రీడలకు హాజరయ్యే బాల బాలికలు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు ప్రతులను వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మావతికి అందజేయాలన్నారు.

ఇసుక లారీ, ట్రాక్టర్ సీజ్

మరిపెడ: అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై లావుడ్యా నరేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు ఇసుకను తరలిస్తున్న లారీని సీజ్‌చేసి డ్రైవర్ వీరకుంట్ల రవి, ట్రాక్టర్ డ్రైవర్ గోకినపల్లి ముత్తయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాట్లలో వైభవంగా బోనాల పండుగ


బోనాలతో బయలు దేరిన మహిళలు

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బంధువుల తాకిడితో గ్రామంలో సందడి వాతవరణం నెలకొంది.

పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శిగా సురేష్



తొర్రూరు: మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన తండా సురేష్‌ను పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లాలో పీడీఎస్‌యూ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. 2009 నుంచి సంఘంలో వివిధ హోదాల్లో పదవులు నిర్వహించినట్లు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు

చిన్నగూడూరు : మండలంలోని ఉగ్గంపల్లి శివారు మచ్చాతండాలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబాబాద్, డోర్నకల్ మండలాలకు చెందిన టీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్, లక్ష్మి దంపతులు తొలుత కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు రెడ్యాకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర, కురవి వీరభద్ర ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేపాక పూజితమధు, జడ్పీటీసీలు కేశబోయిన స్వరూప, కోటిలింగం, ఎంపీపీ మేకపోతుల రమ్య, మాదలావత్య శ్రీనివాస్, గార్లసత్తిరెడ్డి, వాంకుడోతు వీరన్న, సురేందర్‌జైన్, అమరేందర్, మురళీధర్‌రెడ్డి, దేవేందర్, ఆయూబ్ పాషా పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : ఎమ్మెల్యే రెడ్యానాయక్ 65వ జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు కాసాని దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినా అనంతరం రెడ్యా నివాసం ఉగ్గంపల్లికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షైదం దేవేందర్, మేరుగు శంకర్‌గౌడ్, సంపెట రాములగౌడ్ సర్పంచ్‌లు కొమ్ము ఉపేంద్ర పుల్లయ్య, బైరోజు రజిత నరహరి, గుజి వీరస్వామి, హెచ్ వెంకన్న, ఎంపీటీసీలు పాతూరి రమేష్‌రెడ్డి, లావుడ్య ఉదయ్‌నాయక్, మందుల ఎల్లయ్య, సుమన్, రవి, నాగేశ్వర్, రవికుమార్, రమేష్, దశరథం పాల్గొన్నారు.

గజమాలతో సత్కరించిన నాయకులు

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం మండల టీఆర్‌ఎస్ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, రెడ్యానాయక్‌ను గజపూలమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాము, కిషన్, కిషోర్, లక్ష్మీనారాయణ, దుండి వెంకటేశ్వర్లు, వెంకటరాములు, పూర్ణచారి, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

తొర్రూరు: రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం కార్యకర్తలు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రచారి కోరారు. పట్టణ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేశాడన్నారు. గుండాల నర్సయ్య, చిత్తలూరి శ్రీనివాస్, తాళ్లపల్లి బిక్షం, నడిగడ్డ శ్రీనివాస్, యాదగిరి, గాండ్ల సంజీవ, చెవిటిసదాకర్, రామ్మూర్తి యాదవ్, గజానంద్, కుశాల్, వెంకన్న, నీలేష్, రాజు, రవి, గోపాల్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: మండలకేంద్రంతో పాటు, కొమ్ములవంచ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వజయంతిని రాహుల్ యువసేనా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుద్దేటి శంకర్, యువసేనా జిల్లా అధ్యక్షుడు వంగవీటి నరేష్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో మహేష్, సుమన్,నర్సయ్య, మహేష్, వెంకన్న, యాకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.


తొర్రూరులో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సాక్షర భారత్ సెంటర్లను సక్రమంగా నిర్వహించాలి

నర్సింహులపేట: సాక్షర భారత్ సెంటర్లను గ్రామ కోఆర్డినేటర్లు సక్రమంగా నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో గవర్రాజు అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో సాక్షర భారత్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు వయస్సు పైబడిన వయోజనులకు పరీక్ష నిర్వహించామన్నారు. ఈ పరీక్షలో 140 మందికి 99 మంది హాజరైనట్లు తెలిపారు. నిరక్షరాస్యులు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి అక్షర జ్ఞానులుగా మారాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో యాకయ్య, వీసీవోలు వెంకన్న, మధు, యాకయ్య, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో సెమిస్టర్ విధానం

తొర్రూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ డిగ్రీలో 2017-18 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నట్లు తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ కుమారస్వామి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 24లోగాప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మదన్‌ప్రసాద్, వీరన్న, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, పరమేష్‌క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

24న మండల సర్వ సభ్య సమావేశం

మరిపెడ: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్యాంసుందరమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికిసకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఫొటో గ్రాఫర్ల సంఘానికి ఉత్తమ అవార్డు


ఉత్తమ అవార్డుతో మరిపెడ ఫొటో గ్రాఫర్లు

మరిపెడ: ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు మరిపెడ ఫొటోగ్రాఫర్ల సంఘానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ హన్మకొండలో ఉత్తమ అవార్డు అందజేసినట్లు అసంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్‌పక్రుద్దీన్ తెలిపారు. ఆదివారం మరిపెడలో ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రఫీ రోజున మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అత్యధికంగా 113 యూనిట్ల రక్తాన్ని సేకరించామన్నారు. కార్యక్రమంలో బాదావత్ భద్రునాయక్, గందం నర్సయ్య, నరేష్, సంజీవ, రవి, వసంత్, రహీం, సాయి, చంటి, మధు, సురేష్, లింగన్న, అబీ, శ్రీరాం పాల్గొన్నారు.

దొనకొండలో హరితవికాసం

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి శివారు దొనకొండలో ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత వికాసం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ శోభ, డీఏలు సంతోష్, రాములు, నాగేశ్వర్‌రావు, ఎంపీఎల్‌నారాయణ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



పండుటాకుల గుండె గోడు

మానవత్వం మంటగలుస్తోంది. వృద్ధాప్య దశలో తల్లిదండ్రులను పట్టించుకోని ప్రబుద్ధులను చూస్తుంటే.. దీన్ని కంప్యూటర్ యుగం అనాలా? కలికాలం అనాలా అనే ప్రశ్న తలెత్తుతోంది. అల్లారుముద్దుగా పెంచి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను ముసలితనంలో ఈసడించుకుంటున్నారు పలువురు కుమారులు. నైతిక విలువలకు నీళ్లు వదిలిన ఇటువంటి వారు.. వారి వృద్ధాప్యంలోనూ ఇలాంటి అనుభవాన్నే ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశాలు లేకపోలేదు. నేడు వృద్ధుల దినోత్సవం సందర్భంగా కథనమిది.

- వృద్ధ తల్లిదండ్రులను ఈసడించుకుంటున్న పుత్రరత్నాలు
- కన్నవారిపై కనికరం కరువు • శాపంగా మారుతున్న వృద్ధాప్యం
- గతి తప్పుతున్న నైతిక విలువలు • నేడు వృద్ధుల దినోత్సవం

లింగాలఘణపురం(జనగామ జిల్లా)

వృద్ధాప్యంలో చాలామందికి ఆత్మీయ స్పర్శ కరువవుతోంది. మంచాన పడ్డ అనేక మంది వృద్ధతల్లిదండ్రులు చావుకోసం నిత్యం శతకోటి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. ప్యాషన్ మోజులో పట్టణీకరణ జీవితానికి అలవాటు పడ్డ అనేక మంది నేటితరపు కుర్రాళ్లు తమ వృద్ధతల్లిదండ్రులను పల్లెటూరిలో పాడుబడ్డ పాతగోడలకే ఒంటరిగా వదిలేస్తున్నారు. పట్నం సోకులే జీవితంగా కాలం గడిపేస్తున్నారు. నైతిక విలువలు సమాజంలో రోజురోజుకు పతనమవుతున్న తీరుకు నిదర్శనమిది.

అదొక్కటే 'ఆసరా'..

వేలాది మంది వృద్ధ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే రూ.1000 ఆసరా పింఛనే ఆధారంగా మారింది. కొత్తగా పదవులెక్కిన కొడుకులు తమ విలాసాల కోసం ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టడంలో వెనుకాడకపోవడం సహజమే. అయితే అదే చేతులతో కన్న తల్లిదండ్రులకు బుక్కెడు బువ్వ ప్రేమతో అందించేందుకు ముందుకురావడం లేదు. దీంతో చాలామంది మలివయసు కన్నీటిమయం అవుతోంది. ఈ తరుణంలో సర్కారు అందిస్తున్న ఆసరా పింఛన్ ఎంతో ఉపయోగపడుతోంది.

స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి..

తాము రెక్కలుముక్కలు చేసి కూడబెట్టిన ఆస్తిపాస్తులను వంశోద్ధారకులకు పంచిస్తే.. జల్సాలు చేస్తున్నారు. కన్నవారిని అనాథ శరణాలయాల్లో వదిలేస్తున్నారు. ఇద్దరు ముగ్గురు కొడుకులు కలిగిన వృద్ధులకు బుక్కెడు బువ్వ పెట్టే విషయంలో అన్నదమ్ముల గొడవలు జరుగుతున్న వైనాలు తరుచూ వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులను నడివీధిలో విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.. ఉన్న ఊరిని వదులుకోలేక కడుపు మంటను ఓర్చుకోలేక జిల్లాలో కొంతమంది వృద్ధతల్లిదండ్రులు సాహసించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వృద్ధుల కొడుకులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తూ భోజనం పెట్టే ఏర్పాట్లను చూస్తున్నారు.

కౌన్సెలింగ్ నిర్వహించినా

మండలంలో ఎంతో మంది వృద్ధులు తమను కొడుకులు ఆదరించడంలేదని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ చేసి గాడిలో పెడుతున్నాం. కన్నవారి పోషణ బాధ్యతను వివరిస్తున్నాం. నైతిక విలువలతో ప్రతీ కుమారుడు తల్లిదండ్రులను పోషించాల్సిన అవసరం ఉంది.

- నూరం వేణుగోపాల్, ఎస్సై, లింగాలఘణపురం



కుమారుల నుంచి వసూలుచేసిన డబ్బును వృద్ధురాలికి అందజేస్తున్న పాలకుర్తి ఎస్సై వెంకటేశ్వర్లు(ఫైల్)

పోలీసులే న్యాయం చేసింద్రు..

నేను వృద్ధాప్యంతో అలమటిస్తున్నాను. నన్ను ఎవ్వరూ పట్టించుకోలేదు. నా ఇద్దరు కుమారుల్లో పెద్దోడు చనిపోయాడు. చిన్నోడితో పాటు పెద్ద కోడలు కొంతకాలం పోషణ బాధ్యతలు చూసుకున్నారు. తర్వాత నా ఆకలి బాధలు పట్టించుకునేందుకు ఎవ్వరు కూడా ముందుకురాలేదు. దీంతో నేను పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. ఎస్సై నా బాధను అర్థం చేసుకుని పెద్ద కోడలు, చిన్న కుమారుడిని పిలిపించి మాట్లాడిండు. వాళ్లను ఒప్పించి ఇద్దరి దగ్గర లక్షరూపాయలు వసూలు చేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాడు. ఆ డబ్బులపై వచ్చే మిత్తితో పాటుగా ఆసరా పింఛన్‌తో బతుకును వెళ్లదీస్తున్నా.

- మామిండ్ల సోమక్క, అయ్యంగారిపల్లి, పాలకుర్తి మండలం



"తల్లిదండ్రులను ప్రేమించలేనివారు ఎన్ని పూజలు చేసినా వ్యర్థమే - మహాత్మాగాంధీ





విలేజ కేసముద్రం వివేకవర్ధిని హైస్కూల్లో విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు(ఫైల్)

మట్టి గణపతికే జై

- ఖర్చు తక్కువ.. ప్రకృతికి మక్కువ..
- రంగురంగుల విగ్రహాల్లోని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు
- జలవనరులు, ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పు
- మట్టి విగ్రహాల ప్రతిష్ఠతో ఆదర్శంగా నిలుస్తున్న పలువురు

సర్వత్రా వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. వీధివీధినా మండపాల ఏర్పాటులో భక్తజనం నిమగ్నమయ్యారు. విగ్రహాల తయారీదారులు భిన్న ఆకారాల్లో వినాయక ప్రతిమలను ముస్తాబు చేసి, విక్రయాలకు సిద్ధంగా ఉంచారు. రంగు,రంగులతో మిరమిట్లు గొలిపే గణేషుడి విగ్రహాలు ఓవైపు.. మట్టి పరిమళంతో సహజసిద్ధత్వాన్ని ప్రతిబింబించే ప్రతిమలు మరోవైపు! భక్తిభావం, సామాజిక బాధ్యతలకు సమప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే దిశగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు చొరవచూపాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలి.

ఓ సిటీ(వరంగల్ అర్బన్ జిల్లా)/ కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా)

రంగురంగుల వినాయక విగ్రహాల కన్న మట్టివినాయక విగ్రహాల ప్రతిష్ఠ మిన్న అని ఎందుకంటున్నారు? అనే ప్రశ్న చాలామందికి ఎదురై ఉండొచ్చు. ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలంటే ప్రతీ ఒక్కరు 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'(పీఓపీ) అనే రసాయనం గురించి తెలుసుకోవాల్సిందే. దీన్ని రంగురంగుల వినాయక విగ్రహాల తయారీలో వాడుతుంటారు. కాలుష్య కారకమైన ఈ కెమికల్‌ను 150 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద జిప్సంను వేడి చేసి తయారుచేస్తారు. వినాయక విగ్రహాల తయారీతో పాటు భవన నిర్మాణ పనుల్లో, విరిగిన ఎముకలను అతికించేందుకు పీఓపీని వినియోగిస్తారు. రంగుల వినాయక విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం అక్కడి నీటిలోని ఆక్సీజన్ స్థాయి గణనీయంగా తగ్గిపోతుంది.

చెరువులు, కుంటలకు కాలుష్యకాటు..

కలర్‌ఫుల్ విగ్రహాల తయారీలో వాడే రంగుల్లోని క్యాల్షియం, మెగ్నీషియం, సిలికాన్ వంటి భార లోహాలతోపాటు లెడ్, పాదరసం వంటి రసాయనాలు చెరువు నీటిలో కలుస్తాయి. వెరసి నీటిలో ఆక్సీజన్ లభ్యత తగ్గిపోయి ఊపిరాడక నీటివనరుల్లో ఉండే చేపలు, మొక్కలు, ఇతరత్రా చిన్నాచితక జీవరాశులు చనిపోతాయి. ఆయా చెరువులు, కుంటల్లోని నీటిని తాగినవారు అనారోగ్యానికి గురవుతారు. గుండెజబ్బులు, రక్తం, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, నాడీ వ్యవస్థకు సంబంధించిన బలహీనతలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం రంగుల విగ్రహాలు కరిగిపోవడానికి ఎక్కువ సమయమే పడుతుంది. కరిగిపోయిన అనంతరం రంగుల నుంచి వెలువడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చెరువులు, కుంటల అడుగు భాగంలో చేరి, నీటిని భూమిలోకి ఇంకకుండా నిలువరిస్తుంది. తద్వారా నీళ్లన్నీ కాలుష్యమయం అవుతాయి.

మట్టి ప్రతిమలు ఎందుకు మేలంటే..

- వాస్తవానికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం గత కొన్ని దశాబ్దాలుగా మాత్రమే జరుగుతోంది. అంతకుముందు వందల ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలకు భక్తులు వినియోగించినవి మట్టి వినాయక విగ్రహాలే.
- గతంలో ఎంత భారీ విగ్రహాన్నైనా రేగడి మట్టి, ఎర్రమట్టి, బంక మట్టి, గడ్డి, కర్రలు, ఇతరత్రా పర్యావరణహితమైన సామగ్రితో నిష్టగా తయారుచేసేవారు. సంప్రదాయ రంగులనే ప్రతిమలకు అద్దేవారు.
- మట్టి వినాయక విగ్రహాలు నీళ్లలో త్వరగా కరుగుతాయి.
- విగ్రహాలతో పాటు నీళ్లలో కలిపే 21 రకాల పత్రాల్లో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి జల వనరుల నీటిని మరింత పవిత్రం చేస్తాయి. చెరువులు, కుంటల్లో ఉండే క్రిమికీటకాలను నశింపజేస్తాయి.
- కొన్ని దశాబ్దాల క్రితం విగ్రహాల మన్నిక, నాణ్యతలను సాకుగా చూపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకంతో గణేష్ విగ్రహాల తయారీ మొదలైంది. రంగులతో వినాయక విగ్రహాల తయారీలో అభ్యంతరమేమీ లేకున్నప్పటికీ, వాటిలో ఉండే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తరహా రసాయనాలతోనే పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది.

నిపుణులైన కళాకారులున్నా కూడా....

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కుమ్మరులది మట్టి విగ్రహాల తయారీలో అందెవేసిన చేయి. గతంలో వీరికి వినాయక ఉత్సవాలు వస్తే చేతినిండా పని ఉండేది. తగిన ఆదాయం సమకూరేది. రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు ప్రజాదరణ పెరిగినప్పటి నుంచి కుమ్మరులకు పనిదొరకడం గగనమైంది. పశ్చిమ బంగ, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహ తయారీనిపుణులుకు గిరాకీ పెరిగింది.

కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు , పర్యావరణ ప్రేమికులు ఏటా మట్టి వినాయక విగ్రహాల తయారీకే ఆర్డర్లు ఇస్తూ హరిత గణపయ్యకే జై కొడుతున్నారు.


పదేళ్లుగా మట్టి విగ్రహాలే ప్రతిష్ఠిస్తున్నాం



నాకు విద్యార్థి దశ నుంచి కళలంటే ఇష్టం. పాఠశాలలో ఉన్న సమయంలో వినాయక విగ్రహం కొనేందుకు డబ్బులు లేకపోవడంతో మట్టివి తయారు చేసేవాణ్ని. దీనివల్ల ఖర్చు కలిసొస్తోంది. ఇవే విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని ఉపాధ్యాయులు చెబుతోంటే అలాగే పదేళ్లుగా ఏటా తయారు చేస్తున్నా. తొలిసారి మట్టితో, గతేడాది పేపర్‌తో తయారు చేయగా ఈసారి కొంత మట్టి, గడ్డిలను కలిపివాడుతూ 7 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రూపొందిస్తున్నా.

- కొండ నరేష్, ప్రైవేట్ టీచర్, రాజోలు, కురవి మండలం

హాస్టల్లో మట్టి ప్రతిమలే ప్రతిష్ఠిస్తాం



మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. మేము ఐదేళ్లుగా ఏటా మా హాస్టల్లో మట్టి విగ్రహాన్నే ఏర్పాటు చేస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని మా విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులు బోధించారు. వారి ప్రోత్సాహంతోనే మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాం.

- బానోత్ వసంత, 10వ తరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ


ఉచితంగా పంపిణీ చేస్తున్నాం



ఏటా వినాయక చవితికి ఒక రోజు ముందు వాసవి మిత్రమండలి, వాసవి క్లబ్ గ్రేటర్ కేసముద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఇళ్లలో ఏర్పాటు చేసుకునేందుకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. గతేడాది 400 మట్టి విగ్రహాలను స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో తయారు చేయించి ప్రజలకు అందించాం. చిన్న విగ్రహాలు సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేస్తున్నందున పర్యావరణాన్ని కాపాడేందుకు మేం మట్టి విగ్రహాలను అందజేస్తున్నాం. జల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలి.

- మదూరి దినేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు, కేసముద్రం

ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలే..



ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలను ఏటా మేమే తయారు చేసుకుంటున్నాం. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించడం వల్ల మనమే నష్టపోతాం. విగ్రహాలను నిమజ్జనం చేస్తే చెరువులు, కుంటల్లోని జీవరాశులన్నీ చనిపోతాయి. మట్టి విగ్రహాల వల్ల ఎలాంటి హాని ఉండదు. ఏడు రోజుల పాటు పూజలు నిర్వహించి సమీపంలోని గుంజేడు వాగులో నిమజ్జనం చేస్తున్నాం.

- ఈసాల లయ, 10వతరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ

హక్కుల కోసం కొందరు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే నియంత్రించేవారు పోలీసులు.. అటువంటి ఖాకీలే తమకు అన్యాయం జరుగుతోందనే భావనకు లోనైతే పరిస్థితి ఏంటి? రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వానికి, పోలీసు శాఖకు వరంగల్ ఐదో జోన్ పరిధిలోని కొందరు పోలీసులే సవాల్ విసురుతున్నారు. ఎంతోమంది జూనియర్లు తమ కళ్లెదుటే పదోన్నతులు పొంది అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలవుతుంటే.. తాము మాత్రం సీఐలుగానే ఉండాలా? అని ప్రశ్నిస్తున్నారు 1991 బ్యాచ్ ఎస్సైలు. తమలో చాలామంది సీఐలకు ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పదోన్నతులిచ్చి ఇప్పటికీ జీవో జారీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్కారు దృష్టికి తమ ఆవేదనను తీసుకెళ్లే ప్రయత్నాలకు పదునుపెట్టారు.. అవసరమైతే సామూహిక సెలవుల్లో వెళ్లాలని వారు భావిస్తున్నారు. వివరాలివీ..



వరంగల్ రేంజ్ సీఐల అంతర్మథనం

- తమ భవితవ్యాన్ని తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధం..?
- పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

వరంగల్ అర్బన్ క్రైం

వారంతా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులయ్యారు. నేటికీ ఒకే ఒక్క మెట్టెక్కి సీఐలుగానే ఉండిపోయారు... రిటైర్మెంటుకు దగ్గరవుతున్నా ప్రమోషన్ రాకపోవడంతో కుమిలిపోతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా నక్సలైట్ల ప్రాబల్యం ఉన్నా వారిని నియంత్రించేందుకు ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వర్తించారు. ఒక్కో నక్సలైట్ తలకు వెలకట్టి ఆగ్జిలరీ ప్రమోషన్‌లు ఇస్తామని ఉపయోగించుకున్న నాటి, నేటి ప్రభుత్వాలు మాట తప్పాయంటున్నారు ఈ బ్యాచ్ పోలీసు అధికారులు. ఈవిషయంలో ప్రభుత్వంతో న్యాయపోరాటం చేస్తామంటున్నారు. విధులు కొనసాగలేమంటూ, సామూహిక సెలవుపై వెళ్లేందుకు వారు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాగా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులై ప్రస్తుతం సీఐ హోదాలో ఉన్నవారంతా తమకు జరిగిన అన్యాయంపై శనివారం హైదరాబాద్‌లోని పలువురు ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నట్టు తెలుస్తోంది.

అసలు జరిగిందేమిటంటే..

రాష్ట్ర పోలీసు శాఖలో వరంగల్ రేంజ్, గుంటూరు, హైదరాబాద్ రేంజ్‌ల నుంచి 1991 బ్యాచ్‌లో రెండు రాష్ట్రాల్లో కలుపుకుని 400 మంది ఎస్ఐలుగా శిక్షణ పొందారు. కానీ వారితో శిక్షణ పొందిన హైదరాబాద్, గుంటూరు, వైజాగ్, కర్నూల్ రేంజ్‌లలో పని చేసిన అప్పటి ఎస్ఐలు డీఎస్పీలు, అడిషనల్ ఎస్పీల స్థాయిలో పదోన్నతులు పొందారు. తమతో మాత్రం వెట్టిచాకిరీ చేయించుకుని పోలీసు శాఖ మొండిచెయ్యి చూపిస్తోందని వరంగల్ రేంజ్ పరిధిలో 1991 బ్యాచ్‌లో ఎంపికైన పోలీసు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్సలైట్ ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గత 27 ఏళ్లుగా పనిచేసినా.. ఒక్క ప్రమోషన్ రాకపోవడం తమను కలచివేస్తోందంటున్నారు వారంతా. ఈనేపథ్యంలో వరంగల్ ఐదో జోన్‌లో గతంలో ఉన్న పాత కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సీఐలంతా మూకుమ్మడిగా నిరసన స్వరాన్ని వినిపించాలని భావిస్తున్నారు.

వాళ్లకు పదోన్నతులిచ్చారు.. మమ్మల్ని పక్కకు పెట్టారు

గతంలో వరంగల్ రేంజ్ పరిధిలో పని చేసిన పోలీసు ఉన్నతాధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులకు తొత్తులుగా మారారని సీఐలు ఆరోపిస్తున్నారు. ఇక్కడి వెకెన్సీలను ఆంధ్రకు తరలించి కుట్రచేసి అక్కడి వారికి పదోన్నతులు ఇచ్చారని చెబుతున్నా రు. ఉన్నతాధికారుల వద్ద పనిచేసిన కొందరు పోలీస్ అధికారులు చేసిన తప్పిదమే తమపాలిట శాపంగా మారిందంటున్నారు. హోంమంత్రి వ ద్ద పనిచేసే ఓ పోలీసు అధికారి పోలీసు శాఖలో కలకలం రేపుతున్నా ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు కళ్లు తెరవడం లేదని మండిపడుతున్నారు. తమ కు జరిగిన అన్యాయం గురించి వరంగల్ రేంజ్‌లో గతంలో పని చేసిన డీఐజీ కాంతారావు, అధికారులకు లిఖిత పూర్వకంగా విన్నవించినా, ఇప్పటిదాకా స్పందన రాలేదన్నారు.

పలువురు అధికారుల ఫోన్‌లు స్విచ్ ఆఫ్..

డీఎస్పీ పదోన్నతుల విషయంలో మదనపడుతున్న సీఐలు శనివారం హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొంత మంది సీఐలు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు అవకాశం ఇవ్వలేదని వెల్లడించారు. అక్కడ పని చేసే ఓ అధికారి ఈ విషయంలో రింగు లీడర్‌గా మారి చక్రం తిప్పుతూ తమకు అన్యాయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరిగి సాయంత్రం అందరు ఒక్క చోట కలిసి సామూహిక సెలవుపై వెళ్లేవరకు ముందస్తుగా తమ సెల్ ఫోన్‌లను స్విచాఫ్ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. కాగా, చాలా మంది 1991 బ్యాచ్ అధికారులు సెల్ ఫోన్‌లు శనివారం నుంచే పని చేయకుండా ఉండిపోయాయి. మరికొందరివి పర్సనల్ నెంబర్లు మాత్రమే పని చేస్తున్నాయి. తమ సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేసుకునేందుకు సొంత నెంబర్లు వాడుతున్నట్టు వెల్లడించారు. ఇంకా కొందరు సీఐలు అధికారికంగా సెలవు పెట్టి స్వగ్రామాలకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పతోన్నతులు కల్పించి ఇప్పటికి జీవో జారీ చేయకపోవడంతో ఇష్టంగా ఉద్యోగం చేయలేకపోతున్నారు. వీరి భవితవ్యంపై హోంమంత్రి, పోలీసు ఉన్నతాధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి.

ఘనంగా బోనాల పండుగ



బయ్యారంలో బోనాలతో వెళ్తున్న మహిళలు, పూనకంతో శివసత్తులు

బయ్యారం : గ్రామం సుభిక్షంగా ఉండాలని పంటలు సంమృద్ధిగా పండాలని కోరిన కోరికలు ఫలించాలంటూ ప్రతీ ఏటా శ్రావణ మాసంలో జరుపుకునే బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బయ్యారం మండల కేంద్రంతో పాటు రంగాపురంలో బోనాలు నిర్వహించారు. మహిళలు ఇంటినుంచి బోనంతో మేళతాలాలతో పుర వీధుల్లో ఊరేగుతూ గ్రామ శివారులోని ముత్యాలమ్మ తల్లి ఆలయం ఎదుట బోనం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు వాహన చోదకులు అమ్మవారి ఆలయం చుట్టూ తమ వాహనాలతో ప్రదర్శనలు చేశారు. బయ్యారం, రంగాపురం ప్రాంతాల్లో ఒకే సారి బోనాల పండుగ వేడుక జరుపుతుండంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు చోట్ల బోనాల పండుగ జరగడంతో మండల కేంద్రంలో సందడి నెల కొంది. పురవీధుల్లో పూనకాలతో శివసత్తులు సందడి చేశారు.

ఎస్‌జీఎఫ్ఐ జోనల్ సెక్రటరీగా ఇమ్మానియేల్



డోర్నకల్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ) డోర్నకల్ జోనల్ సెక్రటరీగా స్థానిక జడ్పీఎస్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గొర్రె ఇమ్మానియేల్ నాల్గవ సారి ఎన్నికయ్యారు. డోర్నకల్ జోనల్‌లో కురవి, మరిపెడ, డోర్నకల్, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాలు వస్తాయి. ఇమ్మానియేల్ డోర్నకల్ జడ్పీఎస్ఎస్‌లో 8 సంవత్సరాలుగా పీడీగా పనిచేస్తూ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఎంపికయ్యేలా కృషి చేశాడు. ఇమ్మానియేల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

'ఒప్పందాన్ని రద్దు చేయాలి'

బయ్యారం : మెదక్, కరీంనగర్ జిల్లాలో విస్తరించిన ఇనుప ఖనిజాన్ని ఆస్ట్రేలియాకు చెందిన ప్రైవేటు కంపెనీకి ఇచ్చిన అగ్రిమెంట్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్, బయ్యారం జడ్పీటీసీ సభ్యుడు గౌని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కు మంత్రి కేటీఆర్ కేంద్ర గనుల శాఖ మంత్రి, కార్యదర్శులను కలుస్తూనే.. మరో పక్క టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వం చూపిస్తున్న సాకులను బూచిగా చూపిస్తూ మెదక్, కరీంనగర్ జిల్లాలోని ఖనిజాన్ని అస్ట్రేలియాకు చెందిన కంపెనీకి కట్టబెట్టేలా ఒప్పందం కుదుర్చుకోవడం విచారకరమన్నారు. ఆస్ట్రేలియాతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: గౌతమ్ నందా
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: ప్రతిక్షణం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమినిస్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవి మాల్: లై, జయ జానకి నాయక
శ్రీదేవి మాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవి మాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట

భవాని: జయ జానకి నాయక
శాంభవి: లై

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయ జానకి నాయక
లక్ష్మి : లై
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : లై

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నంద

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయ జానకి నాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



